



ఆదివారం 17 ఆగస్టు 2025 పేజీలు : 10

# సమస్యల గ్రామంగా మన్సన్ పల్లి



అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామం.

విద్యుత్, మంచినీరు, పారిశుద్ధ్యం పనులను పట్టించుకోని అధికారులు.

మారుమూల గ్రామమైనందుకు అధికారులు చిన్న చూపా?

# చేర్యాలలో క్షుద్రపూజల కలకలం.. భయాందోళనలో స్థానికులు




# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా భారి నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి

మన జిల్లాకు ఆరంజ్ అలర్ట్ కొనసాగుతుంది

ప్రజలందరూ దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి

భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయి.

ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి

నర్సాపూర్,శివంపేట్ టేక్మాల్, అల్లాదుర్గ్ మండలాలలో అత్యధిక వర్షపాతం నమోదు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా వారి నుండి అతి భారీ వర్షాలు కుడుస్తు న్నాయని ప్రజలందరూ దూర ప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు సూచించారు. శనివారం కలెక్టర్ నర్సాపూర్ మున్సిపాలిటీలోని రాయ రావు చెరువు మరియు మున్సిపాలిటీలోని 7 9 వ వార్డులో డ్రైనేజీ లను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

చేర్యాల మండలం కేంద్రం లో గల గాంధీ చౌరస్తా నుండి కడవెర్గు గ్రామ పరిధిలో గల రోడ్డు వెంబడి ఉన్న లోలెవెల్ వంతెన మరియు చేర్యాల నుండి మద్దూరు మండలంలోని వల్లంపట్ల పోయే మార్గంలో గాగిలాపూర్ గ్రామ పరిధిలో గల లో లెవెల్ వంతెనలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధిక వర్షాలు కురిసినప్పుడు నీరు వంతెన పైనుండి పోయిన యెడల ఎదుర్కోవాల్సిన చర్యలపైన అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



# ప్రతిభ విద్యానికేతన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోకులాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు రాధాకృష్ణ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత అందాన్ని తెచ్చాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ, “భారతదేశం గొప్ప సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా నిలుస్తుంది. పండుగలు మన జీవన విలువలకు ప్రతీకలు. చిన్నారులు, ఉపాధ్యాయులు కలిసి ఈ విధంగా వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం అభినందనీయం” అని తెలిపారు. ృష్ణాష్టమి పండుగను విద్యార్థులకు ఆధ్యాత్మికతతో పాటు నైతిక విలువలను పరిచయం చేసే వేదికగా పరిగణించాలని




ఆయన సూచించారు. విద్యార్థులు రాధాకృష్ణ వేషధారణలో చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గోపికల వేషధారణలో చిన్నారుల విన్యాసాలు, గోవిందా పాటలతో చేసిన నృత్యాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు సంతోష్ కుమారి, మానస, సునీల్, శోభారాణి, సౌజన్య, లావణ్య, శ్రావణి, ఇందు, దీపిక, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారుల ప్రదర్శనలకు ప్రశంసలు కురిపించారు

## ఈరోజు శ్రీకృష్ణ యాదవ్ సేన ఆధ్వర్యంలో కంకోల్ చౌరస్తాలో గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నిర్వహించాము ఈ సందర్భంగా బీసీ జేఏసీ సంగారెడ్డి ఇంచార్జ్‌లి లిరమేష్ యాదవ్ లిమాట్లాడుతూ జగద్గురువు శ్రీకృష్ణ భగవానుడు సమాజాన్ని,ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని బోధించిన భగవద్గీత ను ప్రతి ఒక్క మనిషి చదివి,భగవదీత లోని పరమార్థ,తాత్పర్యం ను తెలుసుకోవాలి. నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యావత్ భారతదేశం లోని సబ్బండ ప్రజలు అందరికీ శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహం, ఆశీస్సులు ఉండాలని శ్రీకృష్ణ భగవానుని ప్రార్థిస్తున్నాను కావున యావత్ భారతీయులు అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శు భాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మల్లేశం సురేష్ రాజు జగన్ ప్రశాంత్ మైపాల్ వినోద్ నవీన్ ముష్టి రాజు వీరభద్ర స్కూల్ ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు



# అధిక వర్షాల వలన తెగులు ఆశించే అవకాశం ఉంది

**మునిగిన పంట పొలం నుండి నీటిని బయటకు పంపాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్**



**మెదక్ (ప్రజాజ్యోతి )16 ఆగస్టు:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, మరియు రాబోయే రెండు రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు పాటించాల్సిన వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలను జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంట పొలాల నుండి నీరు నిలిచి ఉన్నట్లయితే, త్వరగా బయటకు పంపేందుకు మురుగునీటి కాలువలను ఏర్పాటు చేయాలి.ఎరువుల వాడకం, పైపాటుగా వేసే ఎరువులు, మరియు పురుగు మందుల పిచికారిని తాత్కాలికంగా నిలిపివేయాలి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున, విద్యుత్ స్తంభాలు మరియు తీగలకు దూరంగా ఉండాలి. మోటార్ స్టార్టర్లను జాగ్రత్తగా ఆన్ చేయాలి. చెట్ల కింద నిలబడటం లేదా పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కింద ఉంచడం మానుకోవాలి. వర్షాల వల్ల పొలాల గట్ల వెంబడి విషసర్పాలు, విష కీటకాలు ఉండే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా నడవాలన్నారు. పంటల వారీగా సూచనలు: వరి: నీటిలో మునిగిన పొలాల నుండి నీటిని త్వరగా బయటకు పంపాలి. నాట్లు వేయని రైతులు వర్షాలు తగ్గిన తర్వాత నాట్లు వేయడానికి సిద్ధం కావాలి. సమయం తక్కువగా ఉన్నట్లయితే, వెదజల్లే పద్ధతిలో విత్తనాలు వేయాలి. కలుపు నివారణ చర్యలు తీసుకోవాలి. పంట త్వరగా కోలుకోవడానికి, లీటరు నీటికి 5 గ్రా. చొప్పున 19.19.19 ద్రావణాన్ని లేదా 2 మి.లీ. చొప్పున నానో యూరియా లేదా నానో డీఏపీని పిచికారి చేయాలి. పత్తి: అధిక వర్షాల కారణంగా వడలు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి మొక్కల మొదళ్లలో తడిచే విధంగా పిచికారి చేయాలి. దీనిని వారంలో రెండుసార్లు చేయాలి. పంట త్వరగా కోలుకోవడానికి లీటరు నీటికి 5-10 గ్రా. మల్టీ-కే లేదా 10 గ్రా. యూరియా లేదా 2 మి.లీ. నానో యూరియాను పిచికారి చేయాలి. మొక్కజొన్న: పొలంలో నీరు నిలిచి ఉన్నట్లయితే వెంటనే బయటకు పంపే చర్యలు తీసుకోవాలి. భాస్వరం లోపం నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. నానో డీఏపీ లేదా 5 గ్రా. 19.19.19 పోషకాన్ని పిచికారి చేయాలి. కూరగాయలు: అధిక వర్షాల వల్ల నారు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి మొక్కల మొదళ్లలో పోయాలి. ఆరుతడి పంటలు: వర్షాలు తగ్గిన తర్వాత పొలంలో అంతర కృషి చేయడం వల్ల కలుపు మొక్కలను తొలగించడంతో పాటుగా పొలంలో అధిక తేమను తగ్గించుకోవచ్చు. ఈ సూచనలను పాటించి రైతులు తమ పంటలను కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ రైతులను కోరారు.

## యూరియా కోసం సొసైటీ వద్ద ఆందోళన.

**మదూర్ సహకార సంఘం వద్ద బారులు తీరిన రైతులు**



**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** గత రెండు మూడు రోజులుగా సహకార సంఘాల వద్ద యూరియా కొరతా ఏర్పడడంతో అన్నదాతలు ఇబ్బందులు గురవుతున్నారు. చిన్నశంకరంపేట మండలంలోని మాదూరు, జంగారాయి, చందంపేట, చిన్నశంకరంపేట నాలుగు సహకార సంఘాలు ఉండగా ఏ ఒక్క సంఘాల్లో కూడా యూరియా లేకపోవడం వల్ల రైతులు సహకార సంఘాల వద్ద యూరియా కోసం వేచి చూస్తున్నారు. శనివారం సొసైటీ పరిధిలోని సూరారం, బాగీర్తి పల్లి, చందంపేట, తదితర గ్రామాల నుండి సహకార సంఘం వద్ద పెద్ద సంఖ్యలో రైతులు చేరుకొని యూరియా కోసం క్యూ లైన్ కట్టారు. అయితే శుక్రవారం మదూర్ సహకార సంఘంకు యూరియా వచ్చిందని సమాచారం. రైతులు పెద్ద ఎత్తున సొసైటీ వద్దకు తరలివచ్చారు. 520 బస్తాలు రాగా, వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ రైతులకు ఒకటి చొప్పున యూరియా బస్తాలు ఇచ్చారు. యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండవలసి వచ్చిందని రైతుల అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు.

## బీరంగూడలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి వేడుకలలో పాల్గొన్న ఆమె, “శ్రీకృష్ణుడి ఆశీర్వాదం ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆరోగ్యాన్ని ప్రసాదించాలి. సమాజం ఐక్యతతో ముందుకు సాగి అభివృద్ధి సాధించాలి” అని ఆకాంక్షించారు. వేడుకలలో స్థానిక మహిళలు, యువకులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దాన ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు, కీర్తనలతో, భజనలతో భక్తులు గోకులాష్టమి వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.కృష్ణ వేషధారణలో పాల్గొన్న చిన్నారులు అందరినీ అలరించారు. వారి విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారికి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త, స్థానిక కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్నాపూర్ లో.. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకొని.. ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సిఐ వినాయక రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అమీన్ పూర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని..అమీన్పూర్



మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం గుట్టపై ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# జగన్నాయకుడు శ్రీకృష్ణుడు

**బర్దిపూర్ ఆశ్రమం పీఠాధిపతులు**

**వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు** జహీరాబాద్, ఆగష్టు 16( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ ఝరాసంగం మండల కేంద్రంలో శ్రీ దత్తగిరి బర్దిపూర్ ఆశ్రమం నందు నిర్వ హించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల విశ్వానికి మార్గదర్శకుడైన శ్రీకృష్ణుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, భగవద్గీతను అనుసరించాలని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవధూత గిరి, సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ పేర్కొన్నారు. నిర్వహించారు. ఆశ్రమం లోని అష్ట శైలి సప్త ఋషుల గో శ్రీ కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శంఖ నాదం, ఘంటానాదం, అచ్యు తాది దేవతలకు ఆహ్వానం, పంచామృత అభిషేకం, అలంకార సేవ, పారాయణ శాస్త్రో పచారం, మహా మంగళహారతి, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ అవధూత గిరి, సిద్దేశ్వరానందగిరి మహారాజ్



లు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సమాజం సత్యం, ధర్మాన్ని అనుసరించే మార్గంలో సాగేందుకు శ్రీకృష్ణుని బోధనలు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని విడిచిపెట్టి ప్రజాహిత మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఆశ్రమంలో శ్రావణ మాస పూజలు కొనసాగుతున్నాయి.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అప్రమత్తత అవసరం.

**ప్రజలు పోలీసువారి సూచనలు పాటించాలి.**

**అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలి.**

**వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ.పరితోష్ పంకజ్**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల పరిధిలోని తెర్పోల్ గ్రామంలోని చెరువు అలుగును పరిసర ప్రాంతాలను శనివారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అలుగుపై నుండి నీరు ప్రవహించేటప్పుడు ప్రజలెవరూ రోడ్డు దాటకుండా చూడాలని అన్నారు. జలాశయాలకు సమీపంలో, లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వీలైతే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని, అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అశోక్, సిఐ సుమన్ కుమార్,ఎస్సై సోమేశ్వరి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మహాసభాల వాల్ పోస్టర్ విడుదల.....



**మునిపల్లి.... ఆగస్టు 19 నుంచి 22** వరకు గాజులరామారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దానికి సంబంధించిన వాల్ పోస్టర్ను సిపిఐ మునిపల్లి మండల కార్యదర్శి గంగమ్మ గారు పోస్టలను చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మూడు రోజులు జరిగే ఈ రాష్ట్ర మహాసభల్లో జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై చర్చ ఉంటుంది అలాగే కేంద్రంలో మోడీ 12 ఏళ్ల పాలనలోని వైఫల్యాలపై సమీక్షించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడం జరుగుతుంది ఇవే గాక కార్మిక కర్షక రైతుల సంక్షేమం కోసం అనేక విషయాలపై చర్చ జరుగుతుంది ఈ మహాసభకు మునిపల్లి మండల పరిధిలోని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో జనం హాజరు కావాలని ఆమె కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో రాజు. గురుమూర్తి. సుమిత్ర రాణి .అంబికా తదితరులు పాల్గొన్నారు

## పొంగి పొర్లుతున్న వాగు వంకలు.



**ముని పల్లి ఆగస్టు 16ప్రజా జ్యోతి** .ఇటీవల గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముని పల్లి మండలములో గల వాగులు, వంకలు, పొంగిపొర్లుతున్నాయి. వర్షాకాలము ప్రారంభమై రెండు నెలలు గడిచినప్పటికి సరైన వర్షాలు కురువకా వగుల్లో ఎక్కడ కూడా చుక్కనీరు కనిపించలేదు.దీంతో అడవుల్లో పశువులు త్రాగడానికి త్రాగు నీరు దొరకలేదు.అలాగే పశువులకు మేత కూడా దొరకలేదు. దీంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. ప్రస్తుతము, వరుసగా కురుస్తున్న వర్షాలకు పశు గ్రాసం,త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని పశుపోషకులు అంటున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**మునిపల్లి ఆగస్టు 16 ప్రజాజ్యోతి:-** ఈరోజు శ్రీకృష్ణ యాదవ్ సేన ఆధ్వర్యంలో కంకోల్ చౌరస్తాలో గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించాము. ఈ సందర్భంగా బీసీ జేఏసీ సంగారెడ్డి ఇంచార్జ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ జగద్గురువు శ్రీకృష్ణ భగవానుడు సమాజాన్ని,ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని బోధించిన భగవద్గీత ను ప్రతి ఒక్క మనిషి చదివి, భగవదీత లోని పరమార్థ,తాత్పర్యం ను తెలుసుకోవాలి. నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యావత్ భారతదేశం లోని సబ్బండ ప్రజలు అందరికీ శ్రీకృష్ణ భగవానుని అనుగ్రహం, ఆశీస్సులు ఉండాలని శ్రీకృష్ణ భగవానుని ప్రార్థిస్తున్నాను కావున యావత్ భారతీయులు అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మల్లేశం సురేష్ రాజు జగన్ ప్రశాంత్ మైపాల్ వినోద్ నవీన్ ముష్టి రాజు వీరభద్ర స్కూల్ ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయి

మన జిల్లాకు ఆరంజ్ అలర్ట్ కొనసాగుతుంది

ప్రజలందరూ దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి

భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయి.

ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి

నర్సాపూర్,శివంపేట్ టేక్మాల్, అల్లాదుర్గ్ మండలాలలో అత్యధిక వర్షపాతం నమోదు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 16:** మెదక్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా వారి నుండి అతి భారీ వర్షాలు కుదుస్తు న్నాయని ప్రజలందరూ దూర ప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు సూచించారు.శనివారం కలెక్టర్ నర్సాపూర్ మున్సిపాలిటీలోని రాయ రావు చెరువు మరియు మున్సిపాలిటీలోని 7 9 వ వార్డులో డ్రైనేజీ లను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవస ర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎగువ భాగం నుండి ఎంత వరద వచ్చే అవకాశం ఉందన్న వివరాలు . జాగ్రత్తగా ఉండాలని వరద పరిస్థితిని ముందుగా అంచనా వేసి ప్రజలను ముందస్తు అప్రమత్తం చేయాలని సూచించారు.వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు ఆదివారం వరకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు నుండి భారీ ఎత్తున నిన్న20 వేల ఈరోజు 40 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందన్నారు.మంజీరా పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల వరద ప్రవాహం పెద్ద ఎత్తున ఉందని పర్యాటకులు కూడా చూడడానికి ప్రాంతాని కి చేరుకుంటారని జారి పడిపోయే ప్రమాదం ఉందని పలు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించా రు. పశువుల కాపరులు, రైతులు, చేపలు పట్టే మత్స్యకారులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని హెచ్చరించారు. పోలీస్ రెవిన్యూ, పంచాయ తీరాజ్, శాఖల అన్ని శాఖల అధికారులకు సెలవులు రద్దు చేయడం జరిగింది అన్నారు. అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని సమస్య లను ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూపులో సమాచారం అందించుకుని సమస్యను నివృత్తి చేస్తున్నా రని చెప్పారు.అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకు తిరగవద్దనివ సూచించడం జరిగింది అన్నారు. సంగారెడ్డి, సిద్దిపేట్, మేడ్చల్, మెదక్లో భారీ వర్షాలు పడుతున్నాయి. ప్రజలందరూ దూర ప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. మన దగ్గర తక్కువ వర్షపాతం నమోదైన కూడా వేరే దగ్గర అధిక వర్షాలు పడితే వరద ప్రవాహ ఉధృతి మన దగ్గర ఎక్కువ కావచ్చని తెలిపారు. కొంతమంది దూర ప్రయాణాలతో వేరే జిల్లాకు వెళ్లి అక్కడ చిక్కుకునే ప్రమాదం ఉందని తెలిపారుమీ ఊరు చుట్టుపక్కల ఉన్న లో లైన్ లైన్ కాజ్ వేలు కల్వర్టులు, బ్రిడ్జిలు గమనిస్తూ ఉండాలని ప్రజలకు సూచించడం జరిగిందని వరద ఉధృతి ఎక్కువైన సందర్భంలో కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించిన పక్షంలో భద్రత పెంపుదల చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలవకుండా చర్యలు తీసుకుంటామన్నారు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు శని, ఆదివారం లలో ఆరంజ్ అలర్ట్ మన జిల్లా కొనసాగుతోందని భారీ వర్షాలు పడే సూచన ఉందన్నారు. ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న పెద్ద చెరువు

-నీటి అందాలను తమ చరవాణులలో బందించేందుకు పోటీ పడ్డ యువకులు

-అలుగు వద్ద చేపల వేటతో పెద్ద చెరువు సందడి సందడిగా



**అందోలు, ఆగస్టు 16, (ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కన్సాన్ పల్లి, గడి పెద్దాపూర్ గ్రామాల మధ్య గల పెద్ద చెరువు పొంగిపొర్లుతుంది. ఎడతెరపి లేని వర్షాల కారణంగా చెరువులోకి నీరు భారీగా వచ్చి చేరింది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పెద్ద చెరువు అలుగు పోసింది. అర ఫీటు లోతు అలుగు పారుతుండడంతో చేపలు అలుగు పైనుంచి దుముకుతుండాన్ని గమనించిన యువకులు చెరువు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని చేపలను పట్టుకుంటూ చెరువు వద్ద సందడి చేశారు. మరి కొంతమంది గాళాలు వేస్తూ చేపలు పట్టసాగారు. ఇంకొందరు కట్టెలతో నీటిపైకి వచ్చే చేపలను కొట్టి బుట్టలో వేసుకునే ప్రయత్నం చేశారు. పెద్ద చెరువు అలుగు పొంగిపొర్లడం చేత ముదిరాజ్ మత్స్యకారులు చెరువులో నుండి చేపలు బయటికి పోనీయకుండా వలలను కట్టి ఉంచారు. ఈ దృశ్యాలను చర వాణీలలో చిత్రించడానికి యువకులు ఆసక్తి కనబరిచారు. అలుగు పైనుండి జాలు వారుతున్న నీటి దృశ్యాలు ఎంతో రమణీయంగా ఉండడంతో గ్రామస్తులు చెరువు వద్ద ఫోటోలు, వీడియోలు తీసుకోవడానికి ఉత్సాహం కనబరచడంతో ఆ ప్రాంతం సందడి సందడిగా మారింది.

## కామ్రేడ్ మాజీ శాసనసభ్యులు చిలుముల విట్టల్ రెడ్డి 109వ జయంతి

ఋగ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 16** కామ్రేడ్ మాజీ శాసనసభ్యులు చిలుముల విట్టల్ రెడ్డి 109వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ విట్టల్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించరు. వారు మాట్లాడుతూ విట్టల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని , చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. పేదల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఆ మహనీయుని సేవలు మరువలేనివని విట్టల్ రెడ్డి హయాములో గ్రామ గ్రామాన ఆయన సేవలు నిరుపేదలకు అందించిన గొప్ప మహనీయుడు విట్టల్ రెడ్డి అన్నారు ఆ మహనీయుని సేవలు గుర్తుచేస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. జై కామ్రేడ్ జై జై కామ్రేడ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, సంఘ సేవకులు గంగాధర్, చిరంజీవి, శ్రీనివాస్, జగన్, కిషోర్ గౌడ్, రాజు, సునీల్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## వెంకటాపూర్ బి లో కృష్ణాష్టమి వేడుకలు.



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు16** మండల పరిధిలోని వెంకటాపూర్ బి గ్రామంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపిక కృష్ణుడి వేషాధారణ వేసిన చిన్నారులు గ్రామ ప్రధాన వీధిలో ఉట్టి కొట్టి సందడి చేశారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాద గౌడ్ ,మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ గౌడ్ ,కిషన్, సుభాష్ గౌడ్, లింగం, లక్ష్మణ్ ,మధు శ్రీకాంత్, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు

## ఘనంగా సూర్య విలేకరి రాజు పుట్టినరోజు వేడుకలు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల సూర్య రిపోర్టర్ పట్నం రాజు జన్మదినం సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మల్లేపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అమ్రాది ఎల్లయ్య,మాజీ రైతు సమన్వయ మండల అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని దేవుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని పత్రిక రంగంలో మరెన్నో సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ యువజన అధ్యక్షులు సునీల్, కొండాపూర్ మండల తోటి విలేకరులు పాల్గొన్నారు.

# సమస్యల గ్రామంగా మన్సన్ పల్లి.



అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామం.
విద్యుత్, మంచినీరు, పారిశుధ్యం పనులను పట్టించుకోని అధికారులు.
మారుమూల గ్రామమైనందుకు అధికారులు చిన్న చూపా...?

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలానికి మారుమూలమైన మనసాన్పల్లి గ్రామం అభివృద్ధి నోచుకోలేకపోతోంది. నిత్యం గ్రామంలో సమస్యలే.. ఒకటి ఉంటే మరొకటి ఉండదు. గత రెండు నెలలుగా విద్యుత్ సరిగ్గా లేక గ్రామ ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ ఉదయం ఉంటే సాయంత్రం ఉండదు సాయంత్రం ఉంటే రాత్రి ఉండదు. విద్యుత్ అధికారులకు ఫోన్ చేయగా వస్తున్నాం,చూస్తాం,చేస్తాం. మిషన్ భగీరథ నీరు దర్శనమే లేదు. గ్రామ ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరిగ్గా కరెంటు రాక మోటార్లు నడవకపోవడంతో గ్రామంలో త్రాగు నీటి ఎద్దడి మొదలైంది. బోరు వీధిలైట్లు లేక గ్రామంలో చిమ్మ చీకటి వీధిలైట్లు ఏర్పాటు కొరకై జనవరి 26వ తేదీన గ్రామ స్పెషల్ ఆఫీసర్ను గ్రామస్తులు అడగగా మరో రెండు మూడు రోజుల్లో పెట్టిస్తానని చెప్పి ఆగస్టు 15వ తేదీ పూర్తి చేసుకుని రెండు జెండా పండుగలు పూర్తయిన గ్రామంలో వెలుగని వీధి దీపాలు. స్పెషల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలి





మనసాన్పల్లి గ్రామానికి సర్పంచ్ కాలం ముగిసిపోవడంతో గ్రామ సమస్యలు పరిష్కరించడానికి గ్రామ సర్పంచ్ అర్హతల పోస్టు స్పెషల్ ఆఫీసర్ను నియమించారు. స్పెషల్ ఆఫీసర్ ను నియమించి దాదాపు రెండు సంవత్సరాలుగా వస్తున్న ఆమె మాత్రం గ్రామానికి దర్శనం భాగ్యం కరువైన పరిస్థితి గ్రామంలో సమస్యలు పట్టించుకోకుండా గ్రామానికి రాకుండా ఎప్పుడో ఒకసారి ఆయారాజా గయా రాజా అన్నట్లుగా వ్యవహరిస్తుంది. జాతీయ జెండాను ఎగరవేయడానికి కూడా ఆలస్యమే ఆ మేడం రాక కోసం గ్రామస్తులు అందరూ ఎదురుచూపులు. గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ఇళ్ల మధ్యన పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి ఇది గ్రామమా లేక అడివా అన్నట్లుగా గ్రామం తయారయింది. నాలుగు రోజులకు ఓసారి చెత్త సేకరిస్తున్నారు. ఇళ్ల చుట్టూ పిచ్చి మొక్కలు ఉండడంతో విషపురుగులు ఇంట్లోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. కావున సంబంధిత అధికారులు పిచ్చి మొక్కల సమస్యలు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలానికి మారుమూలమైన గ్రామం మన్సాన్పల్లి గ్రామంపై నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ లైన్మెన్ మధు తోపాటు, గ్రామ స్పెషల్ ఆఫీసర్, సంబంధిత అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు లేని ప్రపంచంలో వచ్చే సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# రైతులకు సరిపడే యూరియా అందించాలి

– సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు దయానంద్ రెడ్డి

**జగదేవపూర్: ఆగస్టు 16(ప్రజాజ్యోతి)** రైతులకు సరిపడే యూరియాను అందించాలని సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానంద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పక్షాన పనిచేయాలని కోరారు. రైతు సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యం కావాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురవడం, పంటలకు ఎరువులు వేయడం జరుగుతుందన్నారు. రైతులు నిత్యం యూరియా కోసం రోడ్డెక్కి నిరసనలు చేయాల్సిన పరిస్థితి రావడం దారుణమన్నారు. ఎకరానికి ఒక బస్తా అనే నిబంధనలు లేకుండా పంటకు సరిపడే యూరియాను అందించాలని కోరారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సీజన్ కంటే ముందే నానో యూరియా పట్ల ప్రతి గ్రామంలో



రైతులకు అర్థమయ్యేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సకాలంలో రైతులకు ఎరువులు అందించకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామని చెప్పారు . సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బిక్షపతి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.. ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

**చేర్యాల ఆగస్టు16 (ప్రజాజ్యోతి):**కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని చేర్యాల పట్టణంలోని స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద వేడుకలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా స్వామివారి ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించి చేర్యాల పురవీధుల గుండా పల్లకిలో ఊరేగించారు.కృష్ణాష్టమి వేడుకలో భాగంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు చిన్నారులకు కృష్ణుడి, గోపిక వేషధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు కృష్ణుడు,గోపిక వేషాదారణలతో ఉత్సాహంగా సందడి చేశారు.అనంతరం



వేషధారణలో వచ్చిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ వేడుకల్లో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నారు.


## నీటి గుంతలలో ప్రయాణం సాగేదెలా...

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిటీ



పెద్ద శంకరంపేట్ మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులలో అడుగడుగునా మోకాళ్ళ లోతు గుంతలు చినుకు పడితే ఆ గుంతల్లో నీరు ఇలాంటి రోడ్లమీద ప్రయాణం చేయాలంటే నరకాన్ని తలపిస్తుందని ప్రజలు వాపోతున్నారు.. పెద్ద శంకరంపేట మండలం రామోజీ పల్లి , నారాయణ పల్లి, కొత్తపేట, కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే రోడ్లమీద ప్రయాణం చేయడం ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.. రహదారి మరమత్తులు చేయించకపోవడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణం చేయడం వాహనదారులకు కష్టం గా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. పెద్ద శంకరంపేట మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొప్పోలు ఉమా సంగమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారి కావడం ప్రతినిత్యం వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమత్తులు చేయాలని కోరుతున్నారు....

## కల్హే ర్ లో ఘనంగా నిర్వహించిన కృష్ణ అష్టమి వేడుకలు .



**కల్హే ర్. 16 ఆగస్టు** ట(ప్రజా జ్యోతి ఈ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో కల్హే ర్ మండల లోని ఊరు వాడ ప్రతి గ్రామము శనివారం శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపిక కృష్ణుడి వేషాదారన వేసిన చిన్నారులు గ్రామ ప్రధాన వీధిలో ఉట్టి కొట్టి సందడి చేశారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. మాసాన్పల్లి. కృష్ణాపూర్. కల్హే ర్. మార్డి. బీబీపేట్. గ్రామాలలోపలు రకముల కార్యక్రమలు , గ్రామ ప్రజలందరూ సమక్షంలో భక్తి పారవశ్యంతో శ్రీ కృష్ణ జన్మదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు . శ్రీకృష్ణ అష్టమి వేడుకలను ఎలాంటి అవాంఛియ సంఘటనలు గాని జరగకుండా గట్టి బందోబస్తును స్థానిక కల్హే ర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ మధుసూదన్ రెడ్డి అద్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## వర్షానికి కూలిన పెంకుటిల్లు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 16** వెల్దుర్తి మండలంలోని మెల్లూరు గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గ్రామానికి చెందిన ఏర్పుల యాదమ్మ పెంకుటిల్లు ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. ఇల్లు కూలిన సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే రెవెన్యూ శాఖ అధికారులు ఆర్ఐ నర్సింగ్ యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని ఇంటిని పరిశీలించారు. కూలిన ఇంటి పరిస్థితిని సమీక్షించారు.సుమారు 55,000 ఆస్తి నష్టం జరిగినట్లు ఇంటి యజమాని తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించాలని స్థానికులు అధికారులను కోరారు.నష్టపోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ముదిరాజులు!

జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్
హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు



**చిన్నకోడూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 16** హైదరాబాదు నగర రూపకల్పన వెనుక కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ గారి శ్రమ ఎంతో ఉందని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని పురస్కరించుకొని శనివారం నాడు చిన్నకోడూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు మేడి కాయల వెంకటేశం ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ 1933 నుండి హైదరాబాద్ నగర కార్పొరేటర్ గా కార్పొరేషన్ చైర్మన్ గా పాత్రికేయునిగా కవిగా కార్టునిస్టుగ ముదిరాజ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగా అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకమై హైదరాబాద్ నగర దశ దిశలను అభివృద్ధి పరచడానికి అనేక ఆలోచనలతో నగరాన్ని రూపకల్పన చేసి ఈనాడు అభివృద్ధిలో పరుగులు తీయడమే కాకుండా ప్రపంచంలోనే ఒక గొప్ప నగరంగా గుర్తింపు రావడానికి కొరివి కృష్ణస్వామి గారి రూపకల్పనేని ఆయన అన్నారు తెలంగాణ ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చినప్పటికీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వర్ధంతులను అధికారికంగా జరుపకపోవడం బాధాకరమని ప్రభుత్వం ఆయనను గుర్తించి ఆయన జయంతి వర్ధంతులను అధికారికంగా జరపాలని డిమాండ్ చేస్తూ ముదిరాజు జాతిని బీసీఏలో చేర్చాలని అన్నారు ఆయన ఆలోచనకు అనుగుణంగా ముదిరాజులను బిసి ఏలో చేరుస్తూ రాజకీయంలో వాటా కల్పించాలని జంగిటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్య, ఇట్టబోయిన శ్రీనివాస్, చెరుకు పెద్దలు, చికెన్ సత్తి ముదిరాజ్, కొత్త శంకర్, కోరబోయిన పెద్ద శ్రీనివాస్, తుమ్మల తిరుపతి, అంబటి కనకయ్య, దాసరి రాజశేఖర్, రవి, గుడిపల్లి వికాస్, కోరబోయిన యాదగిరి, శరత్ బాబు, చెరుకు సతయ్య, ఉప్పరబోయిన సంతు తదితరులు పాల్గొన్నారు,

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

– సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి




**చేర్యాల ఆగస్టు16(ప్రజాజ్యోతి):** చేర్యాల మండలం కేంద్రం లో గల గాంధీ చౌరస్తా నుండి కడవెర్గు గ్రామ పరిధిలో గల రోడ్డు వెంబడి ఉన్న లోలెవెల్ వంతెన మరియు చేర్యాల నుండి మద్దూరు మండలంలోని వల్లంపట్ల పోయే మార్గంలో గాగిలాపూర్ గ్రామ పరిధిలో గల లో లెవెల్ వంతెనలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అధిక వర్షాలు కురిసినప్పుడు నీరు వంతెన పైనుండి పోయిన యెడల ఎదుర్కోవాల్సిన చర్యలపైన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ శాఖ సూచించిన విధంగా అధిక వర్షపాతం నమోదయ్య అవకాశం ఉన్నందున ఎల్లప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఒక వేళ లోలెవెల్ వంతెనపై నుండి నీరు వెళుతున్న క్రమంలో రాకపోకలు నిలిపివేయాలని, ప్రజల ప్రాణాలు అతి ముఖ్యమని తరచు పోలీస్ పికెటింగ్ సైతం చేయాలని పోలీసు అధికారులకు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అలాగే వంతెన కింద మరియు కాలువల్లో చెత్తాచెదారం తొలగించాల్సిందిగా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బి ఏ ఈ తదితరులు ఉన్నారు.

# చేర్యాలలో క్షుద్రపూజల కలకలం..భయాందోళనలో స్థానికులు



**చేర్యాల ఆగస్టు16(ప్రజాజ్యోతి):** క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు కనబడటంతో కలకలం రేపిన సంఘటన చేర్యాల పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పట్టణంలో శుక్రవారం అర్థరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చేర్యాల బస్ స్టాండ్ సమీపాన ఉన్న దుకాణం వద్ద షాప్ యజమాని ఫోటోతోపా టుపసుపు, కుంకుమ, నిమ్మకాయలు, కొబ్బరికాయలు, బొమ్మ వుండడాన్ని స్థానికులు గమనించారు. అర్థరాత్రి సమయాన గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసి ఉంటారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ క్షుద్ర పూజల ఘటన జరగడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.నేటి సాంకేతిక రంగంలో 5జీ కాలంలో కూడా కొన్ని చోట్ల ఇలాంటి మూఢనమ్మకాల పట్ల విశ్వాసం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడకుండా గ్రామ స్థాయిలో పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ, విజ్ఞాన వేదికలు ఏర్పాటు చేస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నప్పటికీ మూఢనమ్మకాలపై కొందరి తీరు మారడం లేదు

# అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖను రెవెన్యూ శాఖను సంప్రదించండి

కల్హే ర్. ఎస్సై.ఎస్ మధుసూదన్ రెడ్డి



**కల్హే ర్. 16. ఆగస్టు ట(ప్రజాశక్తి)ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో కురుస్తున్న వర్షాలు దృష్ట్యా భారీ వర్షాల నేపథ్యంలో కల్హేర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. మధుసూధన్ రెడ్డి తెలిపారు. వర్షపు నీరు. చెరువులు కుంటలు. పెద్ద పెద్ద మోట బావులు వంతెనల పైనుంచి ప్రవహిస్తున్నప్పుడు దాటవద్దని హెచ్చరించారు. వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున జాగ్రత్తగా ఉండాలని, పాత శిథిలాల భవనాలలో ఉన్న వారు తమ పూర్తి వివరములను సమీప రెవెన్యూ సిబ్బందికి గాని పోలీసులకు గాని గ్రామపంచాయతీ సెక్రటరీలకు గాని తెలుపవలెను అట్టివారికి అవసరం ఉన్న సహాయ సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పోలీస్ సిబ్బంది ముందుందని తెలిపారు. కావున ప్రజలు అప్రమత్తతవై అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

# శ్రావణమాసం సందర్బంగా 11 గ్రామాలు హనుమాన్ చాలీసా



**సిర్గాపూర్ ఆగస్టు 16(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలో శ్రావణమాసం పురస్కరించుకొని శనివారం 11 గ్రామాలు హనుమాన్ చాలీసా చెయ్యడం జరిగింది. జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటు భక్తి ఆరాధనతో అంతగ్గామ తండా నుండి తిమ్మానగర్, బిబిపేట్, ఫతేపూర్, గోసాయి పల్లి, బొక్కస్గామ, పెద్ద ముబారక్, చిన్న ముబారక్ పూర్ గ్రామాలల్లో భక్తి భజనలు గ్రామస్థులందరు కలిసి మెలసి చెయ్యడం జరిగింది. జై శ్రీ శ్రీరామ్ అనే నినాదలతో చేయ్యడం జరిగింది. ఇందులో భక్తులు, 11 గ్రామాల గ్రామస్థులు పాల్గొన్నారు.

# నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



సిర్గాపూర్ ఆగస్టు 16(ప్రజాజ్యోతి) :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) ప్రాజెక్టును ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. ప్రాజెక్టు వరద ఉధృతిపై ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సూచించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# తిగుల్ లో బోనాల సందడి

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో

**జగదేవపూర్: ఆగస్టు 16(ప్రజాజ్యోతి)** డప్పు చప్పుళ్లు..పోతరాజుల ఆటపాటలు.. శివసత్తుల శిగాలతో జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణమాసం బోనాలు చేశారు. ఉదయమే ఇళ్లను శుభ్రం చేసుకుని కొత్త కుండలను తీసుకువచ్చారు. మధ్యాహ్నం కొత్త కుండలకు పసుపు, కుంకుమ బొట్లు వేప కొమ్మలతో బోనాలను తయారు చేశారు. బొనాలను ఎత్తుకుని ఆటపాటలతో ఆడుతూ మహాంకాళమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పాడి పంటలు పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లచ్చిరెడ్డి, కనకారెడ్డి, రామకృష్ణ రెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 16 :** మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ లో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం రోజున, కె కె విరాట్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు ఉచిత మధుమేహ, రక్త పరీక్షలు నిర్వహించి, వంద మందికి పైగా ఉచితంగా మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బెజ్జంకి క్రాసింగ్ గ్రామ ప్రజలు బాల వికాస సంస్థ ప్రతినిధులకు, హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస సంస్థ ప్రతినిధులు వట్టి సుజాత, అన్నా మేరి, సుజాత, డాక్టర్ సురేష్ గౌడ్, డాక్టర్ స్వప్న, హాస్పిటల్ ఏఓ గంగాధర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# ధ్యాననిష్ఠ ఆశ్రమంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 16 :** మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలోని ధ్యాననిష్ఠ ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ దయానందగిరి ఆశ్రమంలో శనివారం రోజున శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆశ్రమ ప్రధాన పూజారి భద్రయ్య, హనుమాన్ దేవాలయ అర్చకులు కాచం వెంకటేశంల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విష్ణు సహస్ర నామావళి, భగవద్గీత పారాయణము, లలితా సహస్రనామాలు, పంచామృత, ఫలాములతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని తులసీ మాలతో అలంకరించి,1108 శ్రీకృష్ణ శతనామాలతో అర్చన చేశారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు అన్నాడి రాంరెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, అన్నాడి తిరుపతి రెడ్డి, అన్నాడి ఆదిరెడ్డి, పులి శ్రీనివాస్, సురుకుంటి రాజిరెడ్డి, కట్కొజ్వల సదానందం, అన్నాడి ఆనంద రెడ్డి, కాచం పద్మ, సురుకొంటి శ్యామల భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**చిన్నారులతో నృత్యాలు**

**హుస్నాబాద్, ఆగస్ట్ 16( ప్రజా జ్యోతి )** : హిందువుల ఆరాధ్యుడు పరమాత్మ శ్రీకృష్ణుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి, కేరళ ఇంగ్లీష్, సివి రామన్ ఇంగ్లీష్ , మీడియం పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలలో బాగంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమంలో నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణతో, బాలికలు గోపిక వేషధారణతో అలంకరించుకుని కోలాటాలు నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టి పగులగొట్టి సంబరాలు జరుపుకున్నారు. బాలకృష్ణుడి, అవతారంలో గోపికల అలంకరణలతో తమ పిల్లలను చూసుకుని తల్లిదండ్రులు మురిసిపోయారు.



## శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు

**దేవీ ఉపాసకులు ఆలయ ధర్మకర్త సోమయాజుల రవీంద్ర శర్మ**

**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 16** శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు తూప్రాన్ మున్సిపాలిటీలోని పలు గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు తూప్రాన్ పట్టణంలోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని శ్రీ రాధాకృష్ణాలయంలో దేవీ ఉపాసకులు ఆలయ ధర్మకర్త సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.శ్రీకృష్ణుడికి అభిషేకాలు చేసి అందంగా అలంకరించి 11 రకాల ప్రసాదాలను స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో పండితులు సాయి శర్మ, రామకృష్ణ, శరత్, విష్ణువర్ధన్, హర్షవర్ధన్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు




## రాయపోల్ మండలంలోని ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**రాయపోల్ ఆగస్టు 16 ప్రజా జ్యోతిబీ** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శనివారం మండలంలో రాయపోల్, వడ్డేపల్లి పలు గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు, దేవకి ఎనిమిదో గర్భంగా, శ్రావణమాసము కృష్ణ పక్షం అష్టమి తిథి రోజు, కంసుడి చెరసాలలో జన్మించాడు. చిన్న వయస్సు నుండి చిలిపి పనులు చేస్తూ వెన్న దొంగ, గోపికల మనస్సు దోచి గోవర్ధన పర్వతాన్ని చిటికాన వేళ్ళు పై లేపి, పాండవులకు, కౌరావులకు యుద్ధంలో పాండవుల వెనుక ఉండి గెలిపించిన శ్రీష్ణుడు అలాంటి దేవుడుని జన్మదిన వేడుకల సందర్భంగా చిన్నారులను కృష్ణుడు, రాధ, గోపికల వేశాధారణలో అలరించారు.




## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**జగదేవపూర్: ఆగస్టు 16(ప్రజాజ్యోతి)** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగదేవపూర్, తిగుల్, చాట్లపల్లి, బస్వాపూర్, మునిగడప, గొల్లపల్లి, ఇటిక్యాల తదితర గ్రామాల ఆలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిగుల్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుని వేషధారణ వేసి సంబరాలు జరుపుకున్నారు.



# టిఆర్జిపిఏ కొత్త బాధ్యతల స్వీకరణ





**కోహెడ, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ (టిఆర్జిపిఏ) ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని 16 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా అసోసియేషన్‌లో కొత్త బాధ్యతల స్వీకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కోహెడ, హుస్నాబాద్ రెసిడెన్షియల్ పాఠశాలల తరఫున వంతడుపుల శ్యాంసుందర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, గంగారపు చేతన్ ఆహార కార్యదర్శిగా, ఆర్. శ్రీనివాస్, వి. శ్రీనివాసులు సహాయ కార్యదర్శులుగా నియమితులయ్యారు. జిల్లా అసోసియేషన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం సిద్దిపేట పట్టణంలోని బాబు జగ్జీవన్ రావు భవన్లో జరిగింది. ఈ సందర్భంగా టిఆర్జిపిఏ రాష్ట్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాముల వెంకటేశ్వర్లు నేతృత్వం వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింహులు మాట్లాడుతూ, గురుకుల విద్యార్థుల అభివృద్ధి కోసం ఈ అసోసియేషన్ నాయకత్వం కృషి చేస్తుంది అని తెలిపారు.

# నాగసముద్రాల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక



**కోహెడ, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** మండలంలోని నాగసముద్రాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ సమావేశానికి కోహెడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతలపల్లి జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా చింతలపల్లి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అప్పీస మోహన్, ప్రధాన కార్యదర్శిగా అనంతారం మల్లయ్య, కార్యదర్శిగా ర్యాగటి దేవేందర్, కోశాధికారిగా కడారి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోషల్ మీడియా కన్వీనర్‌గా పారునంది కర్ణాకర్, జూనియర్ కార్యవర్గ సభ్యులుగా బైరి రాజమౌళి, తడకపల్లి రవీందర్, పస్తం శ్రీనివాస్, శివరాత్రి తిరుపతి, గుంటి సారయ్య, కంసాని ఏసులు ఎన్నికయ్యారు. సీనియర్ సభ్యులుగా చింతలపల్లి రమణారెడ్డి, కూన సాయిలు, పెరక రాయమల్లు, తుంగ సత్తయ్య బాధ్యతలు స్వీకరించారు. తదుపరి జరిగిన మొట్టమొదటి కార్యవర్గ సమావేశంలో, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి గ్రామంలోని అర్హులైన ఏడుగురికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలంటూ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతూ తీర్మానం ఆమోదించారు.

## మానవాళికి శ్రీకృష్ణతత్వం మార్గదర్శకం

## డాక్టర్ కెవి రమణ చారి

**హైదరాబాద్ :** పరమాత్మగా కీర్తింపబడే శ్రీకృష్ణుడు మూర్తి అని శ్రీకృష్ణుడు మానవాళికి భవద్గీతను ప్రసాదించిన ప్రేమ మూర్తి అని శ్రీకృష్ణతత్వం అందరికీ మార్గదర్శకం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణ చారి అన్నారు త్రిమూర్తుల గౌరీ శంకరు కుటుంబీకులు నెలకొల్పిన చిక్కడపల్లి శ్రీకృష్ణ మందిరంలో మూడు రోజుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను డాక్టర్ కె.వి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. అనంతరం పూజలు చేసి భోపాలుడికి కంకర్యాలు సమర్పించారు ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ ప్రతి ఏటా త్రిమూర్తుల గౌరీ శంకరం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ధార్మిక రీతిలో సంగీత కృత్య ప్రసంగా కార్యక్రమాలతో తరిస్తూ కొనసాగిస్తూ ఉన్నారని అభినందించారు అలాగే శ్రీకృష్ణ మందిరం మరింత విశాలంగా సౌకర్యంగా ఉండేందుకు తగు సూచనలు చేసి గౌరీ దంపతులను గౌరీ శంకర్ దంపతులను ఆశీర్వదించారు ఉత్సవాలలో ముఖ్యంగా జయ వెంకటేష్ బృందం చే వేదపట్టణం సూర్య కుమార్ బృందం కి విష్ణు లలిత సహస్ర పారాయణం జరిగాయి గీతారెడ్డి శ్రీ సంయుక్త బృందం చే భక్తి సంగీత ప్రజ్ఞ కళా సమితి వారికి మల్లాది విజయలక్ష్మి బృందం భజన కీర్తనలు జరిగాయి అతిథులుగా చేసిన రమణాచారి కె.వి.కృష్ణకుమారి కమలాకర భారతి లతో పాటు ఎలాకాలను కృష్ణ మందిరం రక్షణ ధర్మకర్తలు త్రిమూర్తుల గౌరీ శంకర్ దంపతులు ఘనంగా సత్కరించి ప్రసాద వితరణ కావించారు

## నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్

## మరణం పార్టీ కి తీరని లోటు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు**

**హైదరాబాద్ :** నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ మరణం పార్టీ కి తీరని లోటు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు పేర్కొన్నారు.. శ్రీ లా గణేషన్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందనన్నారు. వారు భారతీయ జనతా పార్టీ లో అనేక బాధ్యతలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులుగా, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో అనేక బాధ్యతలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర పార్టీ ఇన్చార్జిగా వ్యవహరించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి. జాతీయ భావం తో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో సేవలందించినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు వారితో కలిసి పార్టీ అభ్యున్నతికి పనిచేశారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉత్సాహాన్ని కల్పించేవారు. తన జీవితకాలం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. శ్రీ లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తన సంతాప సందేశం లో పేర్కొన్నారు.

## గీతాచార్యులు శ్రీకృష్ణుడు

**కొలటాలతో నృత్యం చేస్తూ శోభాయాత్ర**

**అంబరాన్ని తాకిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు**



**హుస్నాబాద్, ఆగస్ట్ 16 ( ప్రజా జ్యోతి ):** సమస్త మానవాళిని ప్రభావితం చేసి మానసిక ధైర్యంతో ముందడుగు వేసేలా దశ నిర్దేశం చేసిన గీతాచార్యుడు శ్రీకృష్ణుడి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం రోజున ద్వారకామయుడు కృష్ణాష్టమిని పురస్కరించుకొని పట్టణంలోని గీతా మందిర్ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని శోభాయాత్రను శ్రీకృష్ణ భక్తులు, మహిళలు కోలాటాలతో శ్రీకృష్ణ గీతాలాపనలతో నృత్యాలు చేస్తూ గీతా మందిర్ నుండి మల్లె చెట్టు చౌరస్తా మీదుగా అక్కన్నపేట చౌరస్తా వరకు నిర్వహించారు. పిల్లలు శ్రీకృష్ణుడు గోపికల వేషధారనతో అలరించారు.

## చెక్కుల పంపిణీ

**పేదలకు ఆర్థిక భరోసానిస్తున్న సీఎంఆర్ఎఫ్**

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి**



**హుస్నాబాద్, ఆగష్టు 16( ప్రజా జ్యోతి ) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం (సీఎంఆర్ఎఫ్) పేదలకు ఆర్థిక భరోసానిస్తుందని సిద్దిపేట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. శనివారం రోజున పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు 12 లక్షల 42వేల,400 రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోమటి సత్యనారాయణ, పున్న సది లావణ్య, బూరుగు కృష్ణస్వామి, కాశవేణి రమేష్, గుర్రాల సంజీవరెడ్డి, మైదం శెట్టి వీరన్న, పెరమండ్ల నర్సాగౌడ్ , పూదరి శ్రీనివాస్ గౌడ్, గడిపే బాలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నాలాను

## పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు ఐడిఎల్ లేక్ వే వద్ద ఉన్న నాలాను పరిశీలించారు. గత ప్రభుత్వ హాయంలో కేటీఆర్ ఔఊఆః కింద 100 కోట్ల నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు, కామునీ చెరువు నుండి ముళ్లకత్వ చెరువు వరకు, రంగదాముని చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించకుండా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. హైడ్రా అధికారులు కూల్చిపోవడం తప్ప ఆపై వచ్చే సమస్యలకు పరిష్కారం చూపడం లేదని వాపోయారు.. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్స్ వల్లనే ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నామని లేకపోతే ఇంకా అనర్థాలు ఎక్కువగా ఉండేవని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందుచూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్యలు రాకుండా చూస్తే ఇలాంటి పరిస్థితి ఉండదని తెలిపారు.